వయ్యా మాష్టారు సంచీ భార్య చేతికిస్తూ,
రికాయలు తెచ్చాను, చూడు" అన్నారు
మె తెరిచి చూసి, ఆశ్చర్యంగా, "ఇదేమిటి కాసినే
యి ఇవి పచ్చడికేం సరిపోతాయి?" అన్నది
పచ్చడికి కాదోయ్, పిల్లలకి యిష్టంకదా తింటా
కొంచమే తీసుకొచ్చాను ఎన్నున్నాయో చూడు"
న్నారాయన

ఆమె లెక్కబెట్టి, "పదిహేను" అంది

'పదిహేను భై ఏడు అంటే శేషం ఒకటొస్తుంది. టే మనలో ఎవరో అదృష్టవంతులకి మూడు సిరికాయలొస్తాయన్నమాట."

"నాకు నాకు" అన్నారు పిల్లలు నలుగుర్తూ

"పాపం చంటాడికి యిద్దామర్రా" అని తల్లి సర్ది చెప్పి, పెద్దవాళ్ళు ముగ్గురికీ చెరో రెండు, చంటాడికి మూడు, అత్తగారికి రెండు, భర్తకి రెండు యిచ్చి తన వంతు తను తీసుకుంది

ముసలావిడ ఉసిరికాయ బుగ్గను పెట్టుకుని చప్పరిస్తూ,

"రసం బాగానే వుందిరా. ఏకంగా పచ్చడికి కూడా తేవలసింది" అంది

"తెద్దునుగానీ, యిప్పుడు రేటు ఎక్కువ చెబుతున్నాడు ఇంకో పది రోజులాగి వెళ్తే తగ్గుతుందని వూరుకున్నాను" అన్నాడు శివయ్యగారు.


"అలా కాదురా కిందటేడు కూడా యిలానే అనుకుని వూరుకుంటేనేగా ఉసిరికాయలన్నీ అయిపోయాయి! ఏటికేడాది పచ్చళ్ళ మీద బతికేవాళ్ళం ఆలస్యం చేస్తే ఇబ్బంది కదూ!" అంది

జీతాలు రావటానికి యింకా నాలుగు రోజులు టైముంది మూడు కేజీలు ఉసిరికాయలు తెచ్చేంత డబ్బు ప్రస్తుతం తన వద్ద లేదన్న నిజాన్ని తల్లితో చర్చించటం యిష్టం లేక

"ఏరా పిల్లలూ, మొక్కలకి నీళ్ళు పోశారా" అంటూ మాట మార్చాడు శివయ్యగారు


"లేదు నాన్నా యిప్పుడే లేచాం. మేము" అని వాళ్ళు సమాధానమిచ్చారు.

"సరే బక్కెట్లుతో నీళ్ళు తీసుకురండి" అని వాళ్ళకి పురమాయించి, తను పెరట్లోకి వెళ్లాడు ఉంటున్నది అద్దె కొంపే అయినా, దానికున్న కొద్ది పెరడునీ చాలా తెలివిగా ఉపయోగించుకున్నారు శివయ్యమాష్టారు, ఆయన భార్య శకుంతలమ్మాను! దొడ్డంతా శుభ్రంగా పలుగులతో, పారలతో చదును చేయించి, ఒక పక్కగా కొత్తిమీర, తోటకూర, బచ్చలి కూర మడులు, ఇంకో పక్క పిట్ట గోడ మీదకి గుమ్మడి పాదు, మరో పక్క బెండ చెట్లు, వంగ చెట్లు, దానికొద్దీ యివతలగా ఆనప, చిక్కుడు పాదులు, మిగిలిన కొంచం స్థలంలో గులాబి, మల్లె అంట్లు



# ఆశ నిరాశలు

తాడపల్లి పద్మప్రియ




వేసింది శకుంతలమ్మ పిల్లలు రెండు పూట్లా నీళ్ళు పోస్తారు మందులు మాకులు అవసరం వస్తే ఆ పని శివయ్యగారు చూసుకుంటూంటాడు. దొడ్డి సరయినది కాకపోవటం వల్ల, సారం తక్కువయి, మొక్కలు అంత ఏపుగా పెరగట్లేదు అయినా తల్లీ పిల్లలు పడుతున్న శ్రమకి ఫలితం చాలా వరకు దక్కుతూనే వుంది

శివయ్యగారు పాదుల మొదళ్ళలో వున్న ఎండు ఆకులు, చెత్తా చెదారం ఏరిపారేసి శుభ్రం చేస్తోండగా, పిల్లలు బక్కెట్లతో తెచ్చి నీళ్ళు పోశారు

"బెండపాదులకి ఎక్కువ నీళ్ళు పొయ్యకండిరా, ఇదుగో ఆ గులాబికి నిన్న తీసుంచిన ఉల్లి పొట్టు పట్రామ్మా" అంటూ పిల్లలకి కాసేపు పనులు చెప్పాడు ఆయన. తర్వాత వాళ్ళు స్నానాలు చేసి, ముందు గదిలో కూర్చుని చదువుల్లో మునిగారు.

"అత్తయ్యగారూ కాస్త బచ్చలి కూర, నాలుగు బెండ కాయలు తీసుకొస్తారా వంట మొదలెడతాను" అంది శకుంతలమ్మ ఎసరు పడేస్తూ.

"అలాగేనే" అంటూ ముసలావిడ పెరట్లోకి వచ్చి చెట్లు తనిఖీ చేసింది. వంగ పాదులు పరీక్షించి,

"ఒసేవ్ శకుంతలా! వంగ పిందెలు పడుతున్నాయేవ్". అని సంతోషం వ్యక్తం చేసింది.

"మీరు రెండు రోజుల్నుంచీ ఒంట్లో బాగుండక గమనించలేదుగానీ, అవి రెండు రోజుల క్రితమే పడ్డాయి ఆనప పాదు కూడా నాలుగయిదు పిందెలు వేసింది చూడండి" అంది శకుంతలమ్మ జవాబుగా.

ముసలావిడ ఆనప పాదు దగ్గరకెళ్ళి, కళ్ళు చిట్లించి చూసింది నిజమే, నూగు నూగులో చెంబుల్లావున్న పిందెలు నాలుగయిదు ముద్దొస్తున్నాయి. ఆవిడ ఆప్యాయంగా వాటిని తడిమి చూసింది

తర్వాత బచ్చలి మడి దగ్గరకొచ్చి రెండు చేతుల నిండా దుబ్బులు పీకి, ఒక పక్కన పెట్టి, లేతగా వున్న బెండకాయలు నాలుగు చెట్లా గాలించి, సజ్జ బుట్ట నిండా నింపి, రెండూ తీసుకెళ్ళి కోడలి చేతి కిచ్చింది.

శకుంతలమ్మ గబ గబా బచ్చలి కూర పప్పులో పడేసి, బెండకాయలో ఉల్లిపాయ కారంవేసి దోరగా వేయించి, పిల్లల్ని భర్తని అన్నానికి పిలిచింది

వాళ్ళు వంచిన తల ఎత్తకుండా చక చకా పెట్టినది తింటుంటే ఆమెకి జాలేసింది. మధ్య తరగతి కుటుంబాల్లో ముఖ్యంగా కనిపించేవి కోరికలు! కానీ తమ అదృష్టం కొద్దీ ఈ పిల్లలకి చెప్పుకోదగ్గ కోరికలేమీ లేవు అది కావాలి, యిది కావాలని పేచీపెట్టరు, చిరిగిన బట్టలు ఓపిగ్గా కుట్టుకుని, అవే తొడుక్కుని బడికి వెళ్ళేంత సహనం వాళ్ళకి అబ్బింది చిరు తిళ్ళకీ వాటికీ డబ్బులిమ్మని వేధించరు. కళ్ళ ముందు ఐస్ ఫ్రూట్ బండి వెళ్తోన్నా నోరెత్తరు. అత్తగారు కూడా పెద్దతనంవల్ల పుట్టే కొన్ని కోరికలు అణుచుకుంటుందేగానీ తీర్చమని వేధించదు. శివయ్యగారే అప్పుడప్పుడు తల్లి కోర్కెలు గ్రహించి వస్తూ వస్తూ ఆలకరా పళ్లో, పలిక బెల్లమో, బెల్లపుండలో తెచ్చి యిస్తూ వుంటాడు ఆవిడ వాటిని దాచుకోకుండా మనవళ్ళకీ మనవరాళ్ళకీ సమానంగా పంచుతుంది. అందుకే వాళ్ళకి బామ్మంటే అభిమానం ఎక్కువ! శకుంతలమ్మ నిజంగా ఆదర్శ గృహిణి అని చెప్పుకోవచ్చు. భర్త సంపాదన తక్కువ కావటం వల్ల ఆమె గృహ

హణలో కొన్ని ఖచ్చితమయిన నియమాలు
రుచుకుంది పూచిక పుల్లని కూడా వృధా
యకుండా దాంతో బొట్టు పెట్టుకోవచ్చని దాచే
ావం ఆమెది పొద్దున్నే లేచి పాచి చేసి, అంట్ల
లు తోముకోవటం నుంచి సమస్తం పనులూ
చేసుకుంటుంది ఆడపిల్లలు చదువుకోని
ంయాల్లో తల్లికి సహాయపడుతూ వుంటారు.
ట్లో వేసిన ఈ కూరా, ఆ కూరాతో, పచ్చళ్ళతో
ాలు నెట్టేస్తూ వుంటుంది శివయ్యగారి చేతి
ుబ్బుతో కూరలు కొనాల్సిన సందర్భం ఎప్పుడో కానీ
ద ఏడాదికి సరిపడా ఆవకాయ, మాగాయ,
ంతికాయ, తొక్కుడు పచ్చడి, ఉసిరికాయ వంటి
చ్చళ్ళు పెడుతుంది కూర లేని రోజు భర్తా,
ల్లలు, అత్తగారు శుభ్రంగా ఏదో ఒక పచ్చడి
సుకుని సరిపెట్టుకుంటారు.

ఓటి పడవలాంటి శివయ్య మాష్టారి సంసారం
ునిగిపోకుండా నడుస్తోన్నదంటే అందుకు
కుంతలమ్మ చాకచక్యమేనని అందరూ ఒప్పు
ంటారు

భర్త భోంచేసి బయలుదేరబోతూండగా

"నూనె ఈ పూటతో అయిపోయింది రాత్రికి
స్తారా" అంది ఆయన కొంచెం ఆలోచించి," రాత్రికి
లాగో అలా సరిపెట్టు, రేపు చూస్తాను" అన్నాడు

"సర్లెండి కాస్త పెసరపప్పుంది రాత్రికి దాన్ని
చ్చడి చేసేస్తాను, నూనె గొడవ వుండదు" అంది

ఆయన వెళ్ళిపోయాకే, అత్తగారు, కోడలు
రదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనానికి ఉపక్ర
మించారు

* * *

ఆ రాత్రి శివయ్యగారు వరండాలో పక్క పర్చుకుని
పడుకుంటూ "నీకో శుభవార్తోయ్ శకుంతలా"
అన్నారు

మంచి నీళ్ళ చెంబు పక్కన పెడుతూ, "ఏమిటది"
అని కుతూహలంగా అడిగిందావిడ ఆవిడ పద్దెనిమి
దేళ్ళ కాపురంలో శుభవార్తలనేవి భర్త ముఖతః
వినటం చాలా అరుదు

"ఐదారు నెల్లనించీ నలుగుతున్న విషయం ఒకటి
యివాళ్ళికి ఫైనలయ్యింది మాకు డి ఏ. పెంచటానికి
గవర్నమెంటు ఒప్పుకుంది అంటే యిక నించి నెలకి
నలభయి రూపాయలు ఎక్కువొస్తాయన్న మాట. ఈ
నెలనించే యిస్తారు "

శకుంతలమ్మ ముఖం ఆనందంతో కళకళ లాడి
పోయింది

ఆ ఉత్సాహంతో అక్కడే కూలబడి, "నిజంగా
మంచి వార్తేనండీ అయితే ఆ నలభయి బ్యాంకులో
వేద్దాం హఠాత్తుగా ఏవయినా అవసరం వస్తే
ఉపయోగిస్తుంది" అంది.

"లేదు శకుంతలా, నిజంగా మనం ఎన్ని అవసరాలు
దిగమింగి సంసారం నడుపుకొస్తున్నామో నీకు
తెలియంది కాదు. పిల్లలకు నీకు సరయిన బట్టలు

# ప్రతిభ

భామ మాటలో న ప్రణయభావ మెంత లలితమో
రామ పాటలో న మధురరాగ మెంత శ్రావ్యమో
లేమ యాటలో న ప్రేమ లీల ఎంత సుఖదమో
ప్రేమలో న మునిగి తేలు ప్రియుడు తెలుపగలుగులే.

నల్లని దొర శౌరి వేణునాద మెంత మధురమో
వెల్లని దొర శివుని నాట్య వేద మెంత రమ్యమో
చల్లని దొర బుద్ధదేవు చరితమెంత వేద్యమో
ఉల్లమందు విమలభక్తి ఉన్న నరుడు తెలుపులే.

వందితుడగు ప్రవరుని కడు పావనమ్ము చరితమున్
చందమామ బోలునట్టి సత్యభామ యందమున్
నిందలన్ని మోసినట్టి నిగమశర్మ మోక్షమున్
పందెమన్న సంతసించు పండితుండు తెలుపులే.

కనమలూరు వెంకట శివయ్య

## ఆశ నిరాశలు

లేవు అమ్మ అనారోగ్యానికి సరయిన మందు
యిప్పించటం లేదు. నా కళ్ళజోడు మార్పించాలి.
మంచి చెప్పులు కొనాలి ఎన్ని అవసరాలున్నాయో
చూశావా? ముందు మెల్ల మెల్లగా ఈ పనులన్నీ
పూర్తి చెయ్యాలి

"అవన్నీ సరేగానీండి ముందు ఒక పని చేద్దాం.
మనందరం కలిసి సినిమా చూసి ఎన్నాళ్ళయిందో
గుర్తుందా? దాదాపు ఏడేళ్ళు అయింది. మన
పిల్లలు బుద్ధిమంతులు కాబట్టి అటువంటి
ఆలోచనలే పెట్టుకోవటం లేదు. పాపం వాళ్ళ
కోర్కెలు కూడా తీర్చాలి కదా. అందుకే ఆ నల
భయితో ఈ నెలలో సినిమా చూద్దాం అంతా!"
అంది శకుంతలమ్మ

"నువ్వన్నది నిజమేనోయ్. వినోదం మన జీవితాల్లో
బొత్తిగా నశించిపోయింది తినటం పడుకోవటం
అనేది మనకు నప్పినా, పిల్లలకి అది వికాసాన్ని
యివ్వదు. తప్పని సరిగా యిక నుంచీ మనమంతా
రెండు నెల్లకో సినిమా అయినా చూడాలి" పట్టు
దలగా అన్నాడాయన.

శకుంతలమ్మ ద్వారా ఈ వార్త విన్న పిల్లలు
ఆనందంతో ఎగిరి గంతేశారు

* * *

ఆ రోజు రానే వచ్చింది పొద్దుట్నించీ పిల్లల
హడావిడి చెప్పనలవి కాకుండా వుంది. ఆదివారం
కావటంతో ఎవరికీ బళ్ళు లేవు కాఫీలు తాగే
సమయంలో అంతా కలసి ఏ సినిమాకి వెళ్ళాలనేది
చర్చించారు

"ఏదయినా భక్తి సినిమాకెళదామురా, ఆ కొట్టు
కోవటాలు రక్కుకోటాలు సినిమాలు నాకు నచ్చవు
బాబూ" అన్నది ముసలావిడ

"ఛాలో" బాగుంటుంది నాన్నా!" పెద్ద కొడుకు
ప్రతిపాదించాడు

"హిందీవి వద్దురా మాకు అర్థం కాదు" అని తల్లి
కొట్టి పారేసింది

ఆఖరుగా శివయ్యగారే "శ్రీకృష్ణ పాండవీయం"
ఆడుతోందని తెలిసి "అందరికీ బావుంటుంది దానికే
పోదాం" అని నిర్ణయించాడు వెంటనే పిల్లలంతా
"మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా" అంటూ
పాట ప్రారంభించారు

శకుంతలమ్మ ఆ రోజు స్పెషల్‌గా పాయసం
తయారు చేసింది సేమ్యా, జీడిపప్పు, ఏలకు పొడితో
ఘుమ ఘుమ లాడుతున్న పాయసాన్ని ముస
లావిడతో సహా అంతా లొట్టలేసుకుంటూ తాగారు

సినిమాకి వెళ్ళబోతున్నామన్న ఆనందంలో ఎవరికీ
అన్నాలు సహించలేదు

భోజనాలయ్యాకే అత్తగారు, కోడలు చెరో గడప
మీదా దిండేసుకుని కాసేపు నడుం వాల్చారు

"ఒసేవ్ నీ పెద్ద కొడుకు బారసాలకి కొనుక్కున్నాను
చూసావా పట్టుచీర, అది కట్టుకొస్తే బాగుంటుం
దంటావా నాకు?" అత్తగారు కోడల్ని సంప్ర
దించింది

"పమిటంచు దగ్గర కొంచం చిరిగింది కదూ!
కొంచం వున్నాకే నాకివ్వండి చీర! నాలుగు కుట్లు
వేస్తాను" అంది కోడలు.

పిల్లలు పన్నెండింటి నుంచే ముస్తాబులు మొద
లెట్టారు నూతి దగ్గర కోలాహలం ఎక్కువయింది
ముఖాలు కడుక్కుంటూ ఒకరి మీద ఒకరు చిలిపిగా
నీళ్ళు చిమ్ముకుంటున్నారు సబ్బు అందనీయకుండా
ఎగరేసుకుంటున్నారు

"లోపలికి రండ్రా" అని తల్లి కేక లేశాకా టవల్స్‌తో
ముఖాలు తుడుచుకుంటూ లోపలికి వచ్చారు.

ఉన్న ఒక్క అద్దం ఒకేసారి అందరికీ కావల
సొచ్చింది నేనంటే నేనని కాసేపు పోట్లాడుకున్నారు.
చివరికి రాజీ పడి, అందరూ ముస్తాబయ్యారు.

ముసలావిడ తలకి కొబ్బరి నూనె రాసి నున్నగా
దువ్వి ముడేసుకుంది కోడలు కుట్టేసి యిచ్చిన పాత
పట్టు చీర పొందికగా కట్టుకుంది సినిమాహాల్లో
తినటానికి పనికొస్తుందని రెండు జంతిక ముక్కలు
కొంగున కట్టుకుంది

చూస్తూండగానే సమయం ఒంటి గంటన్నర
అయింది శివయ్యగారు రోడ్డు మీదికి వెళ్ళి రెండు
రిక్షాలు పిలుచుకొచ్చాడు వాళ్ళు సినిమా హాలుకు ఈ




పటాలాన్ని చేర్చటానికి ఆరు రూపాయలడిగారు. ఒక రిక్షాలో ముసలావిడ కోడలు కూర్చుని ఆడపిల్లలిద్దర్నీ ఒళ్లో కూర్చో బెట్టుకున్నారు. ఇంకో రిక్షాలో శివయ్యగారు. పెద్ద కొడుకు, రెండో కొడుకు కూర్చున్నారు రిక్షాలు ఒకదాని వెంట ఒకటి పరిగెత్తాయి.

పది నిముషాల్లో సినిమా హాలు వచ్చేసింది.

'ముసలావిడ కళ్ళకి అది దుర్యోధనుడి రాజ భవనంలా కనిపించి, ఆశ్చర్యంగా, "మా వూళ్లో అచ్చం యిటువంటిదే మునసబు నాయుడికుండేదే.

## ఆశ నిరాశలు

దాని తర్వాత యిదే నేను చూడటం " అంది కోడలితో. పాత సినిమానే అయినా, క్యూలో జనం విపరీతంగా వున్నారు.

ఎండా కాలం కావటం వల్ల అందరూ ముచ్చెమటలు కక్కుకుంటూ నుంచున్నారు.

శివయ్యగారు తను కూడా వెళ్ళి క్యూలో జొరబడ్డాడు

అరగంట అయ్యాక టిక్కెట్లు యివ్వటం ప్రారంభించారు. ఐదు నిముషాలు పోయేసరికి ముందున్న వాళ్ళలో ఏదో రగడ ప్రారంభమయింది "తోస్తావేంట్రా వెధవా" అని ఒకడంటే" నువ్వే తోశావుర్రా దొంగ వెధవా" అని మరోడు, ఆ ఇద్దరూ ఆవేశం పెరిగి, కొట్టుకునేదాకా వచ్చి పీకలు పట్టుకున్నారు. అక్కడేవున్న ఒక పోలీసు చప్పున వచ్చి, చెల్లాచెదురుగా వున్న క్యూ జనాన్ని అదిలిస్తూ, అందర్నీ భుజాలు పట్టి తోసేసి, కొట్టుకుంటున్న యిద్దర్నీ లాఠీ దెబ్బలు వడ్డించాడు. దాంతో యింకాగొడవయి పోయింది. అందరూ ఒకటే కేకలు-నలుగు రయిదు గురు శివయ్యగార్ని తోసుకుంటూ వెనక్కి వచ్చారు. దాంతో ఆయన ఉక్కిరి బిక్కిరయి, చప్పున క్యూలోంచి బైటకు వచ్చేశాడు. ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి! ముఖం తుడుచుకోటానికి కర్చీఫ్ తీయబోతూండగా జేబులోంచి పది రూపాయల కాగితం బైట పడింది. అది తీసి జేబులో పెడుతూ ఉలిక్కి పడ్డాడు!ఇంకో నలభయి వుండాలి, అవి లేవు!

ఆయన గుండె గుభిల్లుమంది. ఆదుర్దాగా క్యూ దగ్గరకొచ్చి, "బాబూ, నా డబ్బు పోయింది, ఇక్కడేమయినా పడిందేమో చూస్తాను, కొద్దిగా తప్పుకోండి బాబూ" అని అందర్నీ ప్రాధేయ ఎడుతూ ఆత్రుతగా క్రిందికి వంగి వెతకసాగాడు. ఎంత వెతికినా ప్రయోజనం కనపట్టంలేదు. ఆయన వెతుకులాట గమనించిన, భార్య, పిల్లలు. తల్లి చప్పున దగ్గర కొచ్చారు ఏమిటంటూ.

ఆయన విషణ్ణ వదనంతో సంగతి చెప్పాడు. వాళ్ళ ముఖాలు పాలిపోయాయి.

జనం అంతా టిక్కెట్లు తీసుకుని వెళ్ళిపోయారే, యింకా ఆశ ఛావక అక్కడే చుట్టు పక్కల పిల్లలు వెతికారు! దొరకలేదు!

"ఎవడో కొట్టేసి వుంటాడు" అని చివరి నిర్ణయానికి వచ్చారు. ఆఖరి పిల్లలిద్దరూ బిక్క మొహాలు పెట్టి, "అమ్మా, అయితే యిక మనం సినిమా చూడటానికి కుదరదా" అన్నారు.

వాళ్ళ నిరాశ నిండిన లేత వదనాలు చూసి శకుంతలమ్మ గుండె కలుక్కుమంది. వాళ్ళని దగ్గరకు తీసుకొని.

"పోనిద్దూ మళ్ళీ చూద్దాంలెండి! వచ్చే నెలలో యింతకన్నా మంచి సినిమా వస్తుందిట అప్పుడు చూద్దాం" అంది ఓదార్పుగా.

"వచ్చే నెలలో యింకో అవసరం ఏదో రాదని నమ్మకం ఏమిటి?" అన్నాడు పెద్ద కొడుకు.

తల్లి మూగబోయింది ఆ ప్రశ్నకి! వాడన్నది నిజమే!

సినిమా చూడకపోయినా కనీసం కాసేపు రిక్షాల్లో తిరిగామన్న తృప్తి మాత్రం పిల్లలకు మిగిలింది. ఏదో చేయ్యాలని వచ్చి, యింకేదో మాదిరిగా యింటికి పోతున్న అసంతృప్తి పెద్దలకు రగిలింది! □